జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 29 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 5



# దేశ రక్షణకు ... కాంగ్రెస్ భావజాలమే మార్గం

- మత విద్వేషంతో రాజకీయాలు సమాజానికి నష్టం
- ఉపాధి హామీ చట్టాన్ని కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్ర
- జనవరి 26న కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలం ఒక్కటే మార్గం, కాంగ్రెస్ భావజాలం బతికి ఉంటేనే దేశ రక్షణ సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ వేడుకలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఈ దేశ సంపద, వనరులు దోపిడీకి గురవుతుంటే స్వాతంత్రం తీసుకువచ్చి ప్రజలు స్వేచ్ఛగా బతికేందుకు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన చారిత్రాత్మకమైన రోజు డిసెంబర్ 28 వివరించారు. ఈ దేశంలో కొన్ని శతాబ్దాలుగా మతాలు, కులాలు ఎలాంటి భేదం లేకుండా కలిసి జీవనం సాగిస్తున్నాయి కొందరు రాజకీయ లబ్ధి కోసం కులాలు మతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు, విభేదాలు

మిగతా 2 లో...





# జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం

- అక్రిడేషన్ల జీవో 252 ను సవరించేందుకు తక్షణ చర్యలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు టి జే ఎఫ్ జర్నలిస్ట్ బృందం వినతి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో సుదీర్ఘ సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల వ్యవధిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు వేసుల బాటు లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అవసరం ప్రభుత్వం పరిశీలిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందించడం జరిగింది.జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు

మిగతా 2 లో...

# డబల్ బెడ్ రూమ్ వాళ్లకు అండగా ఉంటాం...

- ఎమ్మెల్యే రాగమయి
- సిసి రోడ్డుకు, డ్రైనేజీ కి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



2 లో...

# గంగారం అభివృద్ధి బ్రాండ్ అంబాసిడర్ మధుబాబు... మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే

- పంచాయతీ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే
- మధుబాబు సేవలతో గంగారం రూపురేఖలు మారుతాయి తుమ్మల
- అభివృద్ధికి అండగా మేముంటాము తుమ్మల, రాగమయి
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది దాసరి కుటుంబం



**సత్తుపల్లి డిసెంబర్28(ప్రజాజ్యోతి):** ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజలకు కచ్చితంగా సేవలు చేయాలి అనే ధోరణిలో ఉండేది దాసరి కుటుంబమేనని,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గంగారం అభివృద్ధి ప్రదాత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన)వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో

మిగతా 2 లో...

## డబల్ బెడ్ రూమ్ వాళ్లకు అండగా ఉంటాం..

**సత్తుపల్లి డిసెంబర్28(ప్రజా జ్యోతి ):** గత ప్రభుత్వ హయాంలో అయ్యప్ప స్వామి ఆలయ వద్ద ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ లకు కనీస సౌకర్యాలు లేకుండా డ్రైనేజీ వ్యవస్థ,రోడ్డు వ్యవస్థ ఏమీ లేకుండా ఇవ్వటంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతుండటంతో, విషయాన్ని స్థానిక సత్తుపల్లి శాసన సభ్యురాలకు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు తెలియజేశారు. ఆమె స్వయంగా అక్కడికి వెళ్లి ఏమేమి సౌకర్యాలు కావాలని అడిగి వివరాలు తెలుసుకొని ఆదివారం రూ..50 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు,రూ..26 లక్షల రూపాయలు తో శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆడుకునేందుకు ప్లేగ్రౌండ్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేపిస్తామని వాళ్లకు హామీ ఇచ్చారు. అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అని, మీరందరూ రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండి మంచి మెజారిటీ రావాలని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువకాలంలోనే 400 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు మంజూరు చేసిన ఘనత మనకే దక్కిందని, తర్వాత ఇల్లు లేని వాళ్లకు స్థలం చూపించి ఇల్లు కట్టిస్తామని తెలియజేశారు. సింగరేణి కాలవను రూ.4.5 కోట్లతో పూర్తిగా మట్టి పోపించామని, దానిని నిరుపేదలకు ఇచ్చే విధంగా కార్యాచరణ జరుగుతుందని అన్నారు. మీరందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే భవిష్యత్తులో ఇంకా మంచి అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం

(మొదటి పేజీ తరువాయి...)

గతం మాదిరిగా అర్హులైన వారందరికీ అందివ్వాలని, 252 జీవోను సవరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఒకే విధమైన కార్డులను అర్హులైన వారందరికీ అందివ్వాలని, కార్డుల జారీలో కోత విధించే జీవోను తక్షణమే సవరణ చేయాలని,అదేవిధంగా జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ.. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు జారీ చేసే అంశంలో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉంటే వాటిని పరిగణంలోకి తీసుకొని సవరణ చేస్తామని, జీవో 252 వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే వాటిపై తక్షణ చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు అంశంలో సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అవకాశం లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు కావాలంటే పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను క్రోడీకరించి, సొసైటీ ద్వారా ఇవ్వాలనే ప్రతిపాదన పై మరింత న్యాయ నిపుణులతో సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం బిలో పవర్ టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో పరిశీలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య,ప్రశాంత్ రెడ్డి, దుంపల భాస్కర్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, కె .హరీష్, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,నాయకులు కళ్యాణ్,సాయి,పానకాలరావు, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, సాక్షి నాగేందర్, నల్లమోతు శ్రీనివాస్, వి5 యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలమే మార్గం

(మొదటి పేజీ తరువాయి...)

సృష్టించి రాజకీయ లబ్ధి పొందవచ్చు కానీ అది సమాజానికి తీరని నష్టం చేకూరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచి, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ దేశ సంపద, వనరులు కార్పొరేట్ వ్యవస్థలకు వ్యక్తులకు పంచడానికి కాదని అన్నారు. గొప్ప ఆశయంతో ఉపాధి హామీ పథకానికి లక్ష కోట్ల బడ్జెట్ ను కాంగ్రెస్ ప్రభుత్వంలో కేటాయిస్తే ఆ పథకాన్ని కనుమరుగు చేసే కుట్ర జరుగుతుంది అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మాగాంధీని ప్రపంచమంతా జాతిపితగా కొలుస్తుంటే స్వాతంత్రం వచ్చి ఆరు నెలలు తిరగకముందే ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తులు ఆయనను భౌతికంగా నిర్మూలించారు కానీ ఆయన ఆలోచనను నిర్మూలించలేరని డిప్యూటీ సీఎం అన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం, ఈ పథకాన్ని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎండగట్టేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,సోనియా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు పేదల కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పోరాటం ఉధృతం చేస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు.ఈ దేశానికి,రాష్ట్రానికి సమాజంలోని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేశాయో వివరించేందుకు జనవరి 26న రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలని డిప్యూటీ సీఎం కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆరోజు ప్రతి ఇంటిపైన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి, కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని వివరిస్తూ కరపత్రాలు పంచాలని, కండువాలు ధరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు.అత్యంత ప్రజాస్వామ్య పునాదులపై, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారతదేశము ఎదగడానికి కారణమైన అఖిలభారత కాంగ్రెస్ పార్టీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు.ఆనాటి నుంచి ఈరోజు వరకు పరిపాలనే కాకుండా సామాజిక మార్పునకు కూడా కాంగ్రెస్ పార్టీ పునాదులు

వేసింది, అసమానతలు తొలగించి లౌకికవాదం, మహిళా సాధికరత,అంటరానితనం నిర్మూలన, ప్రతి పౌరునికి ఓటు హక్కు, తన ప్రభుత్వాన్ని తనే ఎన్నుకునే అవకాశాలను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అలాంటి గొప్ప పార్టీ పుట్టినరోజు ఈరోజు అని డిప్యూటీ సీఎం వివరించారు. దేశం స్వాతంత్రం సాధించిన సమయంలో ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనీసం గుండుసూది కూడా ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఆ పరిస్థితి నుంచి బయటికి వచ్చి హరిత విప్లవం, శ్వేత విప్లవం ద్వారా పంచవర్ష ప్రణాళికలతో దేశానికి కాదు ప్రపంచానికి ఆహార ధాన్యాలు సరఫరా చేసే పరిస్థితి ఈరోజు వచ్చింది అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని డిప్యూటీ సి ఎం అన్నారు.పేదవాడు ఆత్మగౌరవంతో బతికేందుకు 20 సూత్రాల కార్యక్రమం, జమిందార్లు, జాకిర్దారులు, పెత్తందార్ల చేతుల్లో భూములు పెట్టుకుని పేదలకు నరకయాతన చూపిస్తుంటే భూ సంస్కరణల ద్వారా లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు.పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థను బ్యాంకులు జాతీయం చేసి సామాన్యుడు కూడా బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం కలిగిందంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే అని డిప్యూటీ సీఎం అన్నారు. పాలనలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆర్టిఐ చట్టం, విద్య ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమని యుజిసి ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు.నవోదయ విద్యాలయాలు, సైంటిఫిక్ టెంపర్ మెంట్ ఈ దేశంలో నిలబడేందుకు సైన్స్ మరియు టెక్నాలజీ ముందు భాగంలో ఉండాలని నెహ్రూ కాలం నుంచి రాజీవ్ గాంధీ వరకు అనేక వ్యవస్థలను ఈ దేశంలో ఏర్పాటు చేశారు అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు.అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాలతో పోటీపడి ఎందుకు ఐఐటీలు, ఐఐఎంలు కాంగ్రెస్ పాలనలోనే స్థాపించబడ్డాయి, అమెరికాలోని ప్రముఖ టెక్ కంపెనీల సీఈవోలుగా భారతీయులు రాణిస్తున్నారు అంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఐఐఎం వంటి మేనేజ్మెంట్ సంస్థలే కారణమని తెలిపారు.పుట్టిన ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు, ప్రతి పౌరునికి ఆహారం అందించే నైతిక హక్కు వంటి చట్టాలు కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయి అన్నారు. కూలి రేట్లు పెంచాలని ఈ దేశంలో దశాబ్దాలుగా ఉద్యమాలు, రక్తపాతం జరుగుతుంటే ఒక చుక్క రక్తపు బొట్టు కింద పడకుండా మహాత్మాగాంధీ ఉపాధి పథకాన్ని ప్రతి గ్రామంలో తీసుకువచ్చి కనీస వేతనం 100 నుంచి 150 రూపాయల వరకు ఉండాలని చట్టం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీని అని డిప్యూటీ సీఎం అన్నారు.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశ నిలబడడానికి అవసరమైన రాజ్యాంగాన్ని అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే, పాకిస్తాన్ మయన్మార్ వంటి దేశాల్లో పరిపాలనను ఆర్మీ చేతిలోకి తీసుకోవడం, ప్రధానులు హత్యకు గురి కావడం వంటి సంఘటనలు జరుగుతుంటే మనదేశంలో మాత్రం ఎన్నికల తర్వాత ఎవరు గెలిస్తే వారు ఎటువంటి వివాదం లేకుండా అధికారం మార్పిడి జరుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఓటు హక్కును రక్షించుకోవడం మనందరి బాధ్యత భారతజాతి ఔన్నత్యం కోసం కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధుడై పని చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.దశాబ్దాలుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం జరుగుతుంటే పార్లమెంట్లో బలం లేకపోయినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని డిప్యూటీ సీఎం తెలిపారు.మహిళా సాధికారత,బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న తలంపు, ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ ద్వారా నిధుల కేటాయింపు, ఒకరిని మరొకరు ప్రేమించుకుని అసమానతలు లేకుండా ఎదగాలనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశ సమగ్రత, సమైక్యత కోసం గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ జీవితాన్ని అంకితం చేశారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ సంఘటన ఇంచార్జి సుభాష్ ఎక్కర,చోటా బాబా,వడ్డేబోయిన నరసింహారావు,యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం,యర్రం బాలగంగాధర్ తిలక్,దొండపాటి వేంకటేశ్వరరావు,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రంగా జనార్ధన్,ముదుముంతల గంగరాజు యాదవ్, ముళ్ళపూడి సీతారాములు,కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్,మట్టూరి వేంకటేశ్వరరావు, మరియు జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గంగారం అభివృద్ధి బ్రాండ్ అంబాసిడర్ మధుబాబు... మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి...)

సర్పంచ్ అభ్యర్థిగా కాకర్ల రేవతిని గెలిపిస్తే గంగారం గ్రామాన్ని బంగారం లాగా మార్చుతానని గత కొద్దిరోజులు క్రితమే ప్రజలకు అభివృద్ధి ప్రణాళికను గ్రామస్తులందరికీ తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం మధుబాబు పంచాయతీ ఇంటిగ్రేటెడ్ ఆఫీసుకు ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారిచే శంకుస్థాపన చేపించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ దాసరి కుటుంబం అంటేనే ఒక బ్రాండ్ అంబాసిడర్ అని, తనకున్న ఆస్తిలో కొంతమేరకు ప్రజలకు సేవ చేయాలి అనే ఆలోచన రావటం ఎంతో మంచిదని, వారి వల్లనే గంగారం గ్రామ ప్రజలు అభివృద్ధిలో ముందు ఉంటున్నారని, అనుకున్న రీతిలోనే నిలబెట్టుకున్న కాంగ్రెస్ అభ్యర్థిని మంచి మెజారిటీతో గెలిపించుకొని ఇచ్చిన మాట ప్రకారం ఇంటిగ్రేటెడ్ ఆఫీసుకు శంకుస్థాపన చేయటం ఎంతో అభినందనీయమని అన్నారు. పంచాయతీ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ నిర్మించడం వలన అన్ని ప్రభుత్వ కార్యాలయ శాఖలు ఒకే చోట ఉంటాయి కాబట్టి, ప్రజలకు తొందరగా సేవలు అందుతాయి అని గ్రామపంచాయతీ సెంటర్లో ఇలా నిర్మించడం గ్రామ అభివృద్ధికి నిదర్శనం అని తెలిపారు.అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన, ఏ సహాయ,సహకారాలు కావాలన్నా స్థానిక ఎమ్మెల్యే సపోర్టు,సీఎం రేవంత్ రెడ్డి అండదండలు, నా అండదండలు ఉంటాయని, అభివృద్ధి విషయంలో నేనెప్పుడూ ప్రజల కోసమే ఉంటానని అన్నారు.1960 సంవత్సరంలోనే స్కూలు భవనానికి శంకుస్థాపనకు నేను పాల్గొన్నానని,దేవుని దయవలన ప్రజలను సేవ చేసేందుకు ప్రజలందరూ ఎన్నుకోవడం వలన గ్రామాల్లో రహదారులు,విద్య, వైద్యం, నీటి సౌకర్యం,రోడ్లుఎ



క్కడ ఇబ్బంది లేకుండా ప్రజలకు ఇప్పటికీ అభివృద్ధిలో ముందు ఉంచుతున్నానని, ఈ విధంగా ఉండటం వల్ల ఆనందకరంగా ఉందని, ఎక్కడికి పోయినా నా పేరు చిరస్థాయిగా అభివృద్ధిలో ఉన్నదని,గర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. సంక్రాంతి తర్వాత గోదావరి జలాలను బేతుపల్లి చెరువులో కలిపే బాధ్యత నాదని,గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు కూడా పూర్తి అయిపోయినాయని, 36 నిమిషాలలో మనం ఖమ్మం చేరుకోవచ్చని ఆనందం వ్యక్తం చేశారు. గంగారం గ్రామం అంటేనే అన్ని కులాలవారు ఉన్నారని, వారందరినీ ఒక తాటిపై తీసుకొచ్చి,ఏ పని చేయాలన్న మంచిగా చేస్తున్నారని తెలియజేశారు. అన్ని కులాలకు కమ్యూనిటీ హాల్స్, చర్చి నిర్మాణ పనులు,వారి కావాల్సిన చైర్లు,పాఠశాల కావలసిన పుస్తకాలు,అన్ని పంపిణీ చేయడం అభినందనీ యమని, ఇలాంటి వ్యక్తులు గ్రామానికి చాలా అవసరమని అభినందించారు. అనంతరం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి దాసరి కుటుంబంతో మా అనుబంధం ఉందని,వారి అభివృద్ధికి 100% మేము తోడుంటామని నిధుల విషయంలో కూడా ఎక్కువ నిధులు గంగారం, రామానగరం,రామ గోవిందపురం పంచాయతీలకు ఇచ్చి అభివృద్ధికి అండగా ఉంటామని, మధుబాబు లాంటి వ్యక్తులు కలిగిన గ్రామం గంగారం అని,గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆయన సేవలను కొనియాడారు. మధుబాబు మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ కు కేటాయించిన స్థలం గత 20 సంవత్సరాల నుంచి వృధాగా పడి ఉంటుందని, దానిని ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయిస్తే ప్రభుత్వం తరపున ఇల్లు కట్టిస్తామని వారికి విన్నవించారు. నిధులు ఎక్కువగా కావాలని, అభివృద్ధికి మా సపోర్ట్ కచ్చితంగా ఉంటుందని. మధుబాబు అడిగిన ఇండ్లు, స్థలాలు పరిశీలిస్తామని మంత్రి తుమ్మల తెలియజేశారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన పాలకు వర్గాన్ని అందరికీ శాలువాలు కప్పి, అభినందనలు తెలియజేశారు. మంచి పరిపాలన ప్రజలకు అందజేస్తే,చిరకాలం మన అభివృద్ధి గుర్తుంటుందని దానికి ఆదర్శంగా నేనేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సత్తుపల్లి ఒక ఆదర్శ గ్రామమని జలగం వెంగళరావు తర్వాత అభివృద్ధిలో నేనున్నానని, మొదటిగా వారి అభివృద్ధి చేశారని,తర్వాత వారి స్థానంలో నేను వచ్చి ప్రజలకు సేవ చేస్తున్నానని, చాలా గర్వపడుతున్నానని అన్నారు. గంగారం గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎక్కువగా ఉన్నాయని, పాఠశాలలో పామాయిల్ మొక్కలు పెడితే ఆదాయ వనరులు సమకూరుతాయని, బేతుపల్లి చెరువు వేలంపాట వలన పంచాయతీకి నిధులు వస్తాయని, ఇంకా ఏమైనా ఆదాయం వచ్చే వనరులు ఉంటే సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, తాసిల్దార్ సత్యనారాయణ, పి ఆర్ డి ఈ వెంకటేశ్వరరావు, ఎంపీఓ జోష్ణదేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్ బాబు, పి ఆర్ ఏ ఈ పూర్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఉప సర్పంచ్ బెజవాడ రాధ, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కమల్ పాషా , యూనిస్, గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివారం కరుణగిరి. . క్రీస్తు జయంతి జూబ్లీ ముగింపు వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ఉమ్మడి జిల్లా నుండి హాజరుఐన మత గురువులు.ప్రత్యేక ప్రార్ధనలు కోసం ముస్తబు చేసినకరుణగిరి పుణ్యక్షేత్రం. క్రీస్తు ప్రభువు భూలోకానికి వచ్చి 2025 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా క్రైస్తవ మత పెద్ద ఆయన పోపు ఈ సంవత్సరానిని జూబ్లీ సంవత్సరముగా ప్రకటించి సంవత్సరం మొత్తం వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చిన దానిలో భాగంగా ప్రపంచం మొత్తం ఈ వేడుకలను నిర్వహించినది ప్రపంచం మొత్తం ఈ వేడుకలను క్రైస్తవ సోదరులు నిర్వహించినారు. ఇందుకోసం ఈ సంవత్సరం కాలం వివిధ విభాగాలు వేడుకలను నిర్వహించినారు.క్రైస్తవ గురువులు,మటకన్యలు బ్రదర్లు మహిళలు ,యువత, గృహస్థ క్రైస్తవులు, లిజన్ ఆఫ్ మేరీ, అనేక విభాగాలు ఈ యొక్క వేడుకలను నిర్వహించి ఈ ముగింపు వేడుకలకు సిద్ధపడినారు.ఈ ప్రత్యేక ప్రార్ధనలు ప్రపంచంలో ప్రపంచంలో లో శాంతి,సమాధానాలు కలిగి ఉండాలని,సమాజంలో హింసలకు తావు లేకుండా యుద్ధాలు ,కరువులు లేకుండా ప్రజలంతా సోదర భావన తో కక్షలు , అసూయ ద్వేషాలు ,లేకుండా గడపాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని ప్రత్యేక ప్రార్ధనలు , సమిష్టి దివ్య పూజ నిర్వహించటం జరుగుతుంది.ఈ సందర్భంగా క్రైస్తవ సర్పంచులుగా, ఉప సర్పంచులుగా గెలిచిన వారిని, 25 సంవత్సరములు గా ఉపదేశులు గా సేవలందించిన వారికి ఘన సన్మానము చేసినారు.విశ్వ గారు ఈ కార్యక్రమ అధినేతగా ఖమ్మం నేత్రాసన పీఠాధిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ సాగిలి ప్రకాష్ నిర్వహించినారు. వీరితో పాటు ముఖ్యులైన ఫాదర్ లు ఐజాక్ , ఫాదర్ సురేష్, ఫాదర్ విజయ్ ఫాదర్ కొమ్ము అంతోని ఫాదర్ జార్నీస్ ఫాదర్ కొమరవెల్లి జోసెఫ్, వికార్ జనరల్ తప్పట శౌరి,వివిధ చర్చిలకు సంబంధించిన ప్రతినిధులు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరము సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు.ఈ సందర్భంగా సంవత్సరం కాలంలో వివిధ ప్రాంతాలలో జరిగిన ఫోటో ప్రదర్శన జరిగినది.

## నూతన వధువుకు మట్టా, మధుబాబు ఆశీర్వాదం.



**సత్తుపల్లి డిసెంబర్28(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల గట్టుబజార్ కి చెందిన కోపరేటివ్ డైరెక్టర్ ఊకె చలమారావు కుమార్తె రమ వివాహ ప్రధానం కార్యక్రమం ఆదివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గంగారం అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) హాజరై నూతన వధువును ఆశీర్వదించినారు. ఆయన వెంట కోలగట్ల చిన్నారావు, కావేటి అప్పారావు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

## హెల్ప్ కేర్ ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ అఫ్జల్



**సత్తుపల్లి డిసెంబర్28(ప్రజా జ్యోతి):** హెల్త్ కేర్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ అఫ్జల్ ను నియమిస్తూ హెల్ప్ కేర్ ఫౌండేషన్ (స్వచ్ఛంద సేవా సంస్థ) జాతీయ అధ్యక్షురాలు షబ్నం షేక్ ముంబై లోని హెల్ప్ కేర్ ఫౌండేషన్ సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా హెల్ప్ కేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు మాట్లాడుతూ, తమ ఫౌండేషన్ శాఖలు దేశంలో చాలా రాష్ట్రాల్లో ఉన్నాయని, ఆపదలో ఉన్న ఎందరికో తమ సంస్థ సేవా కార్యక్రమాలు లభిస్తున్నాయి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడిగా నియమించిన మహ్మద్ అఫ్జల్ కు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థలో కష్టపడి పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కూడా పాల్గొన్నారు.అందరూ మహ్మద్ అఫ్జల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు అరెస్ట్..




**తల్లాడ, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్):** గత గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని హైదరాబాదులో తలపెట్టే కార్యక్రమానికి వెళుతున్న తల్లాడ మండలం గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావును తల్లాడ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తల్లాడ ఎస్సై 2 వెంకటేష్ఆధ్వర్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి అరెస్టు చేశారు. అనంతరం మోహన్ రావు మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారానికి వెళుతున్న తమను అరెస్టు చేయటం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చెన్నారావు తదితరులు ఉన్నారు.

## హత్య కేసులో నిందితుడు రిమాండ్




**కారేపల్లి, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం రూప్లాతండా కు చెందిన భూక్యా హరిదాస్ కొంతకాలం క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, ఈ కేసును చేదించి, అదే గ్రామానికి చెందిన నిందితుడు గుగులోత్ శంకర్ ను శనివారం రాత్రి రిమాండ్ చేసినట్టు సింగరేణి సీఐ నూనావత్ సాగర్ తెలిపారు. సింగరేణి సర్కిల్ కార్యాలయంలో ఆదివారం సిఐ మాట్లాడుతూ భూక్యా హరిదాసు మృతి కేసులో విచారించగా, పూర్తి సాక్షాధారాలు సేకరించిన తరువాత, పరారీలో ఉన్న నిందితుడు గుగులోత్ శంకర్ ను పట్టుకొని రిమాండ్ చేసి, ఖమ్మం జైలుకు తరలించినట్లు తెలిపారు.

## దేశ అభివృద్ధి కాంగ్రెస్ మూల స్తంభం ఏఎంసి భాగం



**కల్లూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి** దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోనియాగాంధీ పిలుపుమేరకు జాతీయ కాంగ్రెస్ 140 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించిన కల్లూరు కాంగ్రెస్ శ్రేణులు. అనంతరం కల్లూరు మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగం నీరజ చౌదరి అంబేద్కర్ విగ్రహం పూలమాల వేసి మాట్లాడు తూ మహిళ సాధికారత బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ లకు సబ్ ప్లాన్ ద్వారా అసమానతలు తగ్గించి ఎదగాలనే దే కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం అని అన్నారు. దేశ సమగ్రత సమైక్యత కోసం గాంధీ ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ తమ జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని ప్రతి గ్రామంలో తీసుకొచ్చి కనీస వేతనం వంద నుంచి 150 రూపాయల వరకు ఉండాలని చట్టం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించటం ఈ పథకాన్ని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పోరాటం ఉధృతం చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అక్కా, తమ్ముడు మృతి

### భర్త మధు కి తీవ్ర గాయాలు




**సత్తుపల్లి డిసెంబర్28(ప్రజాజ్యోతి ):** అతివేగంగా,అజాగ్రత్తతో ఓ లారీ ద్విచక్ర వాహనం ఢీకొని అక్క తమ్ముడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని తాళ్ళమడ బ్రిడ్జి దగ్గర ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ చింతలపూడి మండలానికి చెందిన తోట మధు అతని సతీమణి తోట తేజస్విని (18) ఆమె తమ్ముడు దేవేంద్ర (13) ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి నుండి చింతలపూడి వైపు వెళుతుండగా,బ్రిడ్జి దగ్గర వెనకనుంచి లారీ వేగంగా ఢీకొనటంతో అక్కడికక్కడే అక్క తమ్ముడు మృతిచెందినారు. తీవ్ర గాయాలు అయిన మధును వైద్య నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీ ఢీ కొట్టి ఆపకుండా వెళ్లడంతో, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీను వెంబడించి గంగారంలో పట్టుకున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వర్కింగ్ జర్నలిస్టు విభజించే జీవో 252 సవరించాలి : సిపిఐ (ఎం ల్ )మాస్ లైన్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక వర్కింగ్ జర్నలిస్టు లను విభజించే జీవో నెంబర్ 252 జీవోను సవరించి జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 252 జీవో ద్వారా సాధారణ డెస్క్ మధ్యతరహాపత్రికల వర్కింగ్ జర్నలిస్టు కు అక్రిడేషన్ కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఆరోగ్య భీమా సంక్షేమం కనీస భద్రత చూడాల్సిన ప్రభుత్వమే జర్నలిస్టు విభజించడం ఎలా సరైనదని ప్రశ్నించారు. గత నుంచి పోరాడి సాధించుకున్న సౌకర్యాలు జర్నలిస్టులకు అందటం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. హెల్త్ కార్డులు ఇళ్ల స్థలాలు పిల్లలకు రాయితీతో కూడిన విద్యాబోధన ఇవి వర్కింగ్ జర్నలిస్టులకు సమగ్రంగా అందటం లేదన్నారు. సమాజానికి ప్రభుత్వానికి మధ్య ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు మరణిస్తే సమాజము అటు యాజమాన్యాలు ఇటు ప్రభుత్వము పట్టించుకోకపోవడం వల్ల జర్నలిస్టు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేస్తున్న జర్నలిస్టులను అరెస్ట్ చేయడం సోషనీయమని అన్నారు. జర్నలిస్టులతో పెట్టుకుంటే తగిన మూల్యం చెల్లిస్తారని ఆయన హెచ్చరించారు.రిపోర్టర్స్ డెస్క్ జర్నలిస్టులను తేడా లేకుండా అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఝాన్సీ శిరోమణి శోభ కే శ్రీను లక్ష్మణ్ రామనాథం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా అమ్మకాలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో నేటి నుండి యూరియా అమ్మకాలు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా మాత్ర మే జరుగుతా యని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు గత వాన కాలంలో జరిగిన సంఘటనలను దృష్టి లో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా యూరి యా సరఫరా చేయాలి అనే ఉద్దేశంతో ఈ యాప్ ని ప్రవేశ పెట్టడం జరిగింది. యాప్ యొక్క ముఖ్య ఉద్దేశం,అవసరమైన ప్రతి ఒక్క రైతుకు పారదర్శకంగా అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచటం,క్యూలలో రైతులు నిలబడి ఆందోళన చెందటాన్ని నిరోధించటం ఎవరి వద్ద ఎంత యూరియా అందుబాటులో ఉందో తెలుసుకోవడం, రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను పంట రకమును బట్టి, విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవచ్చు .ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు .ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది. మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది .ఇందులో పట్టాదారులు,పట్టా పుస్తకాలు లేని వాళ్ళు,కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. కౌలు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారో వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు .అయితే ఆ పట్టా దారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది .ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత ఏఈ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది .కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు. అదేవిధంగా డీలర్లు,సహకార సంఘాలు యాప్ లో మాత్రమే యూరియా అమ్మకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులు తన యొ క్క ఆండ్రాయిడ్ ఫోన్లో ఈ యాప్ ను ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గుల పంపిణీ




**కల్లూరు డిసెంబర్ 28 ప్రజాజ్యోతి** కల్లూరు మండలం వెంకటాపురం గ్రామంలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుల వరక రామారావు మరియు చింతకాయల పుల్లారావు ఆధ్వర్యంలో వృద్ధులకు 60 రగ్గులు పంపిణీ చేశారు.వృద్ధులకు చలికాలంలో రగ్గులు పంపిణీ చేస్తున్నందుకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ వాల్ కు మరియు దాతలు కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంపల శీను. మద్దెల. వెంకటేశ్వర్లు, ముజీబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో మధిర పట్టణం ఉరకలు పెట్టాలి

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం
- మధిర నుంచే దేశానికి దిశా నిర్దేశం జరిగింది
- ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కరెంటు
- మధిర పట్టణ పేదల ఇళ్లకు త్వరలో భూమి పూజ
- విద్య, టూరిజం హబ్ గా మధిర నియోజకవర్గం
- మున్సిపల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**మధిర ప్రజాజ్యోతి :** స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర.. ఈ పట్టణంలో అభివృద్ధినీ ఉరకలు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. దేశ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి 86 మందితో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఏర్పడిన అద్భుతమైన రోజు డిసెంబర్ 28 అని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర పట్టణ ప్రజల అవసరాలు డ్రైనేజీ ఇతర ఏ సేవలకైనా మాకోసం ఒక కార్యాలయం ఉంది, సిబ్బంది ఉన్నారు అన్న భావన కల్పించేందుకు ఈ భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. భారత స్వాతంత్ర సమరానికి పునాది పడింది

# కరాటే నుంచి కరుణ వరకు... ఖమ్మం వాసుల సేవాభావానికి గౌరవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా వాసుల సేవాభావివానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. సామాజిక సేవ, విద్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేస్తున్న పలువురు ప్రముఖులకు ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సేవారత్న అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లాకు మరింత ప్రతిష్ఠ తీసుకొచ్చే విధంగా నిర్వహించనున్నారు.ఖమ్మం పట్టణం రమణ గుట్ట ఏరియాకు చెందిన కరాటే వేణు కరాటే రంగంలో చేసిన విశేష సేవలతో పాటు,సమాజ సేవలో చూపిన అంకితభావానికి గాను సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. యువతకు కరాటే శిక్షణ ఇస్తూ క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆయన,మరోవైపు ఖమ్మం జిల్లాలోని అనాధ పిల్లలకు అన్నదానం, బట్టల పంపిణీ, పేదలకు ఆర్థిక సహాయం,అవసర సమయంలో అండగా నిలబడటం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు. ఆయన చేసిన ఈ మానవతా సేవలను గుర్తించిన ఉషోదయ ఫౌండేషన్ వారు కరాటే వేణును సేవారత్న అవార్డుతో సత్కరించనున్నారు. అలాగే ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కూడా పేదల పట్ల అపారమైన మానవతాభావంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. అనాధ పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం,అనాధ శరణాలయాలకు సహకారం అందించడం, చిన్న పిల్లల సంక్షేమానికి తోడ్పాటు అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి మానవ సేవే మాధవ సేవ అన్న భావనను ఆచరణలో చూపిస్తున్నారు.ఆయన సేవలను గుర్తించిన ఉషోదయ ఫౌండేషన్ వారు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డిని కూడా సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించనున్నారు.ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం 28-12-2025 (ఆదివారం) న ఉదయం 10 గంటల నుండి హనుమంతరావు గ్రంధాలయం,గాంధీనగర్,విజయవాడలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు,సామాజిక కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, అవార్డు గ్రహీతలు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు.ఈ సందర్భంగా ఉషోదయ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ,సమాజ హితానికి అంకితమై సేవలందిస్తున్న వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి ఇలాంటి సేవాభావంతో ముందుకు వస్తున్న వ్యక్తులు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# రాజ్యాధికారం లక్ష్యంగా బీసీ–ఎస్సీ–ఎస్టీ జాక్

- జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- జిల్లా కన్వీనర్‌గా ములకలపల్లి సంగమేశ్వరరావు
- కో–కన్వీనర్లుగా ఏడుగురు ఎంపిక






**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి** సమాజంలో 90 శాతం జనాభా కలిగిన బీసీ,ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే ప్రధాన లక్ష్యంగా బీసీ–ఎస్సీ–ఎస్టీ జాక్ జిల్లా కమిటీ పనిచేస్తుందని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని పూలే–అంబేద్కర్ మీటింగ్ హాల్‌లో ఆదివారం జిల్లా స్థాయి బీసీ–ఎస్సీ–ఎస్టీ జాక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు అధ్యక్షత వహించారు.సమావేశంలో జిల్లా కమిటీతో పాటు మండల కమిటీల విస్తరణపై విస్తృతంగా చర్చించి, ఏకాభిప్రాయంతో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత డిసెంబర్ 23న డాక్టర్ విషారదన్ మహారాజు ఆధ్వర్యంలో ఎంపికైన జిల్లా కమిటీని ఈ సమావేశంలో అధికారికంగా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పటివరకు రాజకీయంగా నిర్లక్ష్యానికి గురవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం జాక్ వేదికగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీ జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు కో–కన్వీనర్లు యలమందల జగదీష్ బానోతు బద్రునాయక్ కొర్లపాటి రాఘవులు దావ ముత్యాలరావు జక్కుల రాజేష్ కటకం వెంకటలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు లింగన్నబోయిన లక్ష్మణ్, రావుల హనుమంతరావు, బండి నాగేశ్వరావు, నాసబోయిన నరేష్, కంది రమేష్, ఆంతోని సురేష్, కర్నే రామారావు, ఆకారపు కోటేశ్వరావు, వాసం సైదులు, ఇనప అనిల్ కుమార్, మేడి బసవయ్య, బత్తుల వీరబాబు, నర్ల శేషయ్య ముదిరాజ్, ధారా వెంకయ్య, పీఆర్ దేవి, ఆర్కే నాయుడు, అనిక నాగేశ్వరరావు యాదవ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,జిల్లాలోని ప్రతి మండలంలో బీసీ–ఎస్సీ–ఎస్టీ జాక్ కమిటీలను బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమం చేపడతామని తెలిపారు.

# పెంపుడు పుంజుకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన యజమాని

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** విశ్వాసానికి మారుపేరు కుక్క అంటారు అదే కోవాలో ఒక యజమాని పెంపుడు పుంజు ఆ విశ్వాసంతో తన ఇంటికి కాపుల రక్షక భటుడు ల మారి ఆత్మరక్షణ ఇచ్చిన కోడిపుంజు అకాల మరణానికి యజమాని తల్లడిల్లి వినూత్న రీతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించి పుంజు రుణం తీర్చుకున్నాడు. వివరాల్లోకెళ్తే ఎర్రుపాలెం మండల కేంద్రమైన ఎస్సీ కాలనీ(రామచంద్రపురం) గ్రామానికి చెందిన వేల్పుల మోహంతుబాబు (అక్షర విజేత రిపోర్టర్) గత మూడు సంవత్సరాల క్రితం కోడి పిల్లల అమ్మి వారి నుంచి పది కోడి పిల్లలను కొనుగోలు చేయగా వాటిలో ఈ వాతావరణానికి తట్టుకోలేక అనతి కాలములోని 9 మృత్యువాత పడగా ఒకటి మాత్రమే బ్రతికింది దానిని అతి జాగ్రత్తగా సున్నితంగా ప్రేమగా గోముగా పెంచుకొని సాగుతున్న తరుణంలో కొంత వయసు వచ్చిన తర్వాత మనుషల మీద దాడి చేయటం, తీవ్రమైన ఆగ్రహంతో విరుచుకు పడటం, ఎర్ర చీర చూసిన దాడి చేయడం ప్రారంభించింది. దాన్ని చేష్టలకు ఇంటికి రక్షణ కుక్కలాగా కాపలా విశ్వాసంతో ఉంటుందని గుర్తించిన యజమాని దానికి కొన్ని మెలకువలు నేర్పి రోజు బండిపై వాకింగ్కు తీసుకెళ్లటం రమ్మంటే రావడం బండి ఎక్కమంటే ఎక్కటం కొన్ని వింత చేష్టలు చేయటం జరిగింది. ఈ క్రమంలో ఇంటి సమీపం




లోనే ప్రజలను పై దాడి చేస్తూ ఇంటిలోనికి రావాలంటే సహజంగా మీ ఇంట్లో కుక్క ఉన్నదా అని అడిగి లోపల కు వచ్చేవారు కానీ విచిత్రంగా కోడిని కట్టేసారా అని అడిగి లోపల కు రావడం వింత గొలిపే ఆశ్చర్యకరమైన విషయం. ఈ ఈ ప్రక్రియ మూడు సంవత్సరముల నుంచి ఇంటికి ఆత్మరక్షణగా ఉంటుంది. ఇరుగుపొరుగువారు ఇతరులు ఇంటికి రావాలంటేనే భయపడే విధంగా కోడిపుంజు ఉందనటంలో అతిశయోక్తి కాదని ,మా ఇంటికి రక్షణ కోడి పుంజుని యజమాని ఎర్రుపాలెం మండల అక్షర విజేత విలేకరి వేల్పుల మోహంతుబాబు ఆనందని వెలిబుచ్చారు. ప్రతిరోజు బండిమీద వాకింగ్ తీసుకెళ్లటం కి బండి ఎక్కమంటే ఎక్కటం దిగమంటే దిగటం చాలా ఆశ్చర్యకరమైనటువంటి వింత గొలిపి విధంగా తయారైందని తెలిపారు. దీని ఆహారం అన్నము, టీ డికాషన్, కాకరాకు మాత్రమే ఆహారంగా స్వీకరించేదని అనుకోని రీతిగా కుక్కల దాడిలో గాయపరచగా రెండు రోజులు తీవ్ర అస్వస్థతకు గురై ఆదివారం ఉదయం పది గంటలకు మృత్యువాత పడ్డది. మృతిచెందిన కోడిపుంజును చూసి కుటుంబ సభ్యులు పెంచిన మమకారంతో తట్టుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వీర కుమారి (అంగన్వాడి టీచర్ ఎర్రుపాలెం) కుమార్తె వేల్పుల మనిషా, నాయనమ్మ దేవరకొండ కుమారి, మనవరాలు ఆరాధ్య, దేవరకొండ ఆచారి అంతిమయాత్రలో పాల్గొని భూస్థాపితంచేసి కొబ్బరికాయలు కొట్టి పూలు, బొక్కాయిలు చల్లి ఘనంగా నివాళులర్పించారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు

**– రాష్ట్ర కమిటీ విస్తృత మొదటిరోజు సమావేశాలు జయప్రదం**

**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో జనగాం పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర విద్యా సదస్సు – రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలకు టీఎస్ ఎర్రుపాలెం, మధిర మండల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సమావేశాలకు జిల్లా కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు, షేక్ నాగూర్ వలి, ఎర్రుపాలెం మధిర మండల అధ్యక్ష–కార్యదర్శులు నంద్రు వెంకటేశ్వరరావు (ఎన్ వి)నాగరాజు, వీరయ్య ఆధ్వర్యంలో ప్రతినిధులు జనగాం కు బయలుదేరి వెళ్లారు. ఈ రాష్ట్ర విద్యా సదస్సు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, జనగాం శాసనసభ్యులు పల్ల రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు అలుగుపల్లి నర్సిరెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకట్, ఉపాధ్యక్షులు చావ దుర్గ భవాని జంజయ్య చేసి చైర్మన్ మారం జగదీష్ ఏలూరు శ్రీనివాస్ తదితరులు హాజరై సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సదస్సులో విద్యారంగంపై, ముఖ్యంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా విధానాల



లోపాలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి అనేక కీలక తీర్మానాలను ఆమోదించారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రతినిధులు మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి సీతక్క గారు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలంగాణ రాష్ట్ర విద్యారంగ పునర నిర్మాణంలో ప్రధాన భూమిక టీఎస్ యుటిఎఫ్ పోషించాలని పోషించాలని ఆమె కోరారు. విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన ఈ రాష్ట్ర విద్యా సదస్సు భవిష్యత్ ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల బాధ్యులు మండల ఉపాధ్యక్షులు నీలం సైదారావు డివి శ్రీనివాస్ రామకృష్ణ రాంబాబు ఖాదర్ మధిర మండల బాధ్యులు హాజరయ్యారు

# నేటి నుండి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

**మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర**



**మధిర ప్రజా జ్యోతి** ప్రస్తుత యాసంగి సీజన్లో యూరియా కొనుగోలు చేయుటకు వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులోకి తీసుకువచ్చింది .గత వాన కాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్నిదృష్టిలో ఉంచుకొని ఈ యాప్ ను అమలులోకి తీసుకురావడం జరిగింది .రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుంది .ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు .ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది .ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. కౌ లు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు .అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది .ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత ఏఈ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది .కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు. ఈ క్రింద తెలిపిన లింకు ద్వారా యాప్ను ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# రామాలయంలో విజయవంతమైన కూచిపూడి సాంస్కృతిక కార్యక్రమాలు



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర పట్టణంలోని సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఆదివారం సాయంత్రం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మధిర కళా సాధన నృత్య కళానికేతన్ నిర్వాహకులు నాగరాజు ఆధ్వర్యంలో చిన్నారులచే కూచిపూడి,భరతనాట్యం,భక్తి పాటల నృత్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమదైన శైలిలో వివిధ రకాల భక్తి పాటలకు నృత్యాలు చేసి చూపరులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారులకు రుషిత సెల్ పాయింట్ ,ఎలక్ట్రానిక్స్ అండ్ ఫర్నిచర్ షాప్ అధినేత నరసింహారావు ఆధ్వర్యంలో మేమంటోలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జనార్ధనా చార్యులు, నారాయణ చార్యులు, మహిళా భక్తులు కళా సాధన నృత్య గురువులు మహేశ్వరి, ఇంచార్జ్ సింధు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన సుధాకర్ రెడ్డి వేమిరెడ్డి.**



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రుపాలెం మండలం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి జెండాను ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్యకర్తలను, నాయకులను తయారు చేసిన రోజు కాంగ్రెస్ పార్టీలో ఎందరో కార్యకర్త నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా, ముఖ్యమంత్రి గా, ప్రధానమంత్రిగా, ఆ స్థాయిలో ఎదిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలామంది ఉన్నారు.. మాకు ప్రభుత్వం ఉన్న లేకపోయినా పార్టీ గెలిచిన ఓడిపోయిన మాకు కాంగ్రెస్ పార్టీ జెండా మాకు అండ కాంగ్రెస్ పార్టీ 141 వ దినోత్సవం సందర్భంగా నాయకులను కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు సుధాకర్ రెడ్డి వేమిరెడ్డి. అనతరం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ( MGNREGS) చట్టాన్ని రద్దు చేయాలని లోకసభలో కుట్ర పూరితంగా ఒక బిల్లును ఆమోదించి, మహాత్మా గాంధీ పేరును తొలిగించాలని, పని దినాలు తగ్గించాలని, అనేక రకాల కుట్రలు పన్నుతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉల్లాస భరితంగా దివ్యాంగుల ఆటలు పోటీలు

**- పట్టుదలతో ఏ అవరోధాన్నైనా అధిగమించవచ్చు**
**- జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత**





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఆదివారం స్త్రీ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆటలు పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి.ఎస్.ఆర్ అండ్ బి.జీ.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఆటల పోటీలలో 250 మంది దివ్యంగులు పాల్గొన్నా అందులు,బదిరిలు,మూగవారు,పోలియో విభాగం,మానసిక వికలాంగులు తదితర విభాగాల దివ్యంగులు ఉత్సాహంగా ఆటలు పోటీలలో పాల్గొన్నారు.రన్నింగ్, క్యారమ్స్, చెస్, జావలిన్ త్రో, షార్ట్ పుట్ తదితర విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించారు.ఇక్కడ గెలుపొందిన అందరికీ బహుమతి ప్రధానం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చేయనున్నారు.అంతే కాకుండా ఇక్కడ అత్యంత ప్రతిభ కనబరిచిన దివ్యాంగ క్రీడాకారులను జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు కూడా వీరి పేర్లు మన జిల్లా నుంచి పంపమన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగ సోదరులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఇక్కడ జరిగిన ఏర్పాట్ల పట్ల దివ్యాంగ సోదరులు సంతోషం, సంతృప్తి వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది బిందు ప్రసాద్, వేణుగోపాల్,సునీత, రమేష్, చారి సిబ్బంది పాల్గొన్నారు.